**BRICS డెవలప్మెంట్ పార్ట్నర్షిప్ అడ్మినిస్ట్రేటర్ల సమావేశము, న్యూ ఢిల్లీ (ఆగష్టు 6-7, 2016)**

ఆగష్టు 09, 2016

న్యూ ఢిల్లీ లో 7 ఆగష్టు 2016 న BRICS డెవలప్మెంట్ పార్ట్నర్షిప్ అడ్మినిస్ట్రేటర్ల సమావేశము విజయవంతంగా ముగిసింది. రెండు-రోజుల ఈ సమావేశం సభ్య దేశాలకు వారి వారి అభివృద్ధి సహకార కార్యక్రమాల నిర్మాణాన్ని సరిగ్గా అర్ధం చేసుకొనేందుకు అవకాశం ఇచ్చింది మరియు అభివృద్ధి సహకార రంగములో విశ్వసంబంధమైన, జాతీయ మరియు రంగ ప్రాముఖ్యత కలిగిన కీలక అంశాలపై BRICS సభ్య దేశాల మధ్య ఫల వంతమైన చర్చలను చూసింది. ఈ రంగములో తమ ఉత్తమ పద్ధతులను మరియు విధాన చర్యల ద్వారా సవాళ్లను ఎదుర్కొని ఉపశమింపచేయటం పై తమ జ్ఞానాన్ని సభ్య దేశాలు పంచుకొన్నారు మరియు తమ జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా అందరి మధ్య సహకారాన్ని పెంచే విషయమై చర్చించారు. అలాగే, ఉద్భవించబోయే విశ్వ అభివృద్ధి నిర్మాణంపై తమ అభిప్రాయాలు పంచుకొన్నారు. సమావేశం లో పాల్గొన్నవారు ఫోరం ఫర్ ఇండియన్ డెవలప్మెంట్ కోపరేషన్ (FIDC) సభ్యులతో కూడా ముఖాముఖీ జరిపారు.

అభివృద్ధి సహకారం పై సభ్య దేశాల మధ్య ఈ చర్చ కొనసాగాలని సమావేశం లో పాల్గొన్నవారు అంగీకరించారు.

బ్రజిల్, రష్యా, చైనా మరియు సౌత్ ఆఫ్రికా ప్రతినిధులు ఈ సమావేశ ఏర్పాట్లకై మరియు వారికి ఇచ్చిన అతిధ్యానికి భారత ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 09, 2016